CAREERINDIA

SL. No. : DD

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 50 ]
Total No. of Questions : 50 ]

**CCE RF**
**CCE RR**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L** **Code No. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
# Subject : First Language — TELUGU

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Fresh & Regular Repeater)**

ದಿನಾಂಕ : 23. 03. 2018 ] [ Date : 23. 03. 2018
ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-30 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-30 P.M.
ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 50 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.

2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.

3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.

5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ
TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ
Tear here

www.careerindia.com

CAREERINDIA



## భాగం - ఎ

### (గద్యము, పద్యము)

కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 11 × 1 = 11

1. గంగా స్నానం ఎలాంటిది ?
2. మృగనేత్ర బంగారు చెక్కిలిపై చీకటి ఏమి చేసింది ?
3. కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది ?
4. వజ్రనాభుని సేనలు ఎక్కడ విడిది చేశాయి ?
5. శకుంతల పెంపుడు తండ్రి ఎవరు ?
6. దుష్యంతుని భార్య పేరేమి ?
7. కల్పనా చావ్లా ముద్దుపేరేమి ?
8. ఇన్‌ఫోసిస్ అధినేత ఎవరు ?
9. యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు ?
10. సంస్కృతంలో సామెతను ఏమంటారు ?
11. జ్ఞానపీఠ బహుమతిని అనేకమార్లు పొందిన ప్రధాన ద్రావిడ భాషా సాహిత్యం ఏది ?

కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 9 × 2 = 18

12. కల్పనా చావ్లా తన చిన్నతనంలో ఏమని కలలు కనింది ?
13. చిన్న వ్యాపారికి, వాణిజ్య వేత్తకు మధ్య తేడా ఎలాంటిది ?
14. ఏది సత్యదూరం కాదు ?
15. సామెతలను ఎన్ని విధాలుగా వర్గీకరింపవచ్చును ? అవి ఏవి ?
16. కంబార ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?
17. వృద్ధ మాతాపితలున్న ఇల్లు ఎలా వర్ధిల్లుతుంది ?
18. 'పంపా సరోవరం' అనే పేరు ఎలా వచ్చింది ?
19. ఇరులకన్నా అందమెక్కడా కానరాదని కవి ఎందుకన్నాడు ?
20. కర్ణుని మాటలువిని కుంతీదేవి ఏమని పలికింది ?

www.careerindia.com

CAREERINDIA



కింది వానికి సందర్భములను వివరించండి : $4 \times 3 = 12$

21. ప్రకటించి చెప్పెద బాటించి వినుడు

22. బుద్ధిమంతులరె గోధనమునరసి తడయకరండు.

23. 'శరీర మాద్యంఖలు ధర్మసాధనం'

24. ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!

కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : $2 \times 3 = 6$

25. పింగళి సూరన

26. శ్రీ దేవులపల్లి రామానుజ రావు

27. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : $1 \times 4 = 4$

ఆకాశంబును భూమియున్ ........................................

.....................................................................

.....................................................................

........................................ యనంతా భక్తచింతామణీ!

లేదా

ఆపదలందు ధైర్యగుణ ..............................................

.....................................................................

.....................................................................

...................................... సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

28. కింది పద్యాన్ని చదివి సారాంశమును రాయండి : $1 \times 4 = 4$

నూతుల దరులను, లోతగు
పాతటి కసవులను నెట్టి పచ్చిక యున్నన్
బ్రాలిపడి మేయబోకుము
మూతినిడకుముగ్ర సత్త్వములు గలనీటన్.

లేదా

చులకన జలరుహ తంతువు
చులకన తృణ కణము దూది చుల్కన సుమ్మీ
యిల నెగయు ధూళి చుల్కన
చులకన మఱి తల్లి లేని సుతుడు కుమారా!



www.careerindia.com

CAREERINDIA



కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :

$2 \times 4 = 8$

29. పాండవుల మీద కౌరవులకు ఈర్ష్య కలగడానికి కారణాలేవి ?

లేదా

'అదృష్టవంతుల కాపదలు సంపదలుగనే పరిణమించును గదా' - దీనిని వివరించండి ?

30. కృషీ వలుడు శ్రమించే విధం తెల్పండి ?

లేదా

కృషీవలున్ని కవి ప్రస్తుతించే రీతి ఎలాంటిది ?

31. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి : $4 \times 1 = 4$

మహాత్మా గాంధి 02. 10. 1869 సంవత్సరమున గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందరు గ్రామంలో కరంచంద్ పుతలీబాయి పుణ్య దంపతులకు జన్మించాడు. తల్లి శిక్షణ పొందిన గాంధీజి చిన్న తనంలోనే ధైవభక్తి, వినయం, విధేయత గల సుగుణాలను అలవరచుకున్నాడు, ప్రాథమిక విద్యార్థిగా ఉన్నప్పుడే ఉత్తమ విద్యార్థిగా పేరు పొందాడు. ఇంగ్లాండ్‌కు వెళ్ళి లండన్‌లో బారిష్టరు పట్టా పొందాడు. స్వదేశానికి తిరిగి వచ్చి భారత జాతీయ కాంగ్రెస్‌కు నాయకత్వం వహించి అనేక సార్లు జెలుకు వెళ్ళి శిక్షను అనుభవించాడు. సత్యం, ధర్మం, అహింసా మార్గాలను ఆయుధాలుగా చేసుకొని స్వాతంత్ర్య సమరంలో పాల్గొని సత్యాగ్రహం ద్వారా ఆంగ్లేయులతో పోరాడి రక్తపాతం లేకుండా భారతదేశానికి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం తెచ్చాడు. భారతీయులందరిని ఏక తాటిపై నడిపించి 'జాతిపిత'గా కీర్తింపబడ్డారు. దేశ ప్రజలందరు గాంధీజీని 'బాపూజి' అని పిలుస్తారు.

ప్రశ్నలు :

అ) గాంధీజి చిన్న తనంలో ఏ సుగుణాలను అలవరచుకున్నాడు ?

ఆ) గాంధీజి ఏ మార్గాలను ఆయుధాలుగా చేసుకున్నాడు ?

ఇ) దేశప్రజలందరు గాంధీజీని ఏమని పిలుస్తారు ?

ఈ) గాంధీజి ఎక్కడ జన్మించాడు ?

www.careerindia.com

CAREERINDIA



## భాగం - బి

### (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు)

కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 10 × 1 = 10

32. 'అనురక్తి' — ఈ పదానికి అర్థం

(ఎ) యశము (బి) కీర్తి

(సి) ప్రేమ (డి) ఓర్పు

33. కరి, హస్తి, ఇభము — అను పదములకు పర్యాయ పదం

(ఎ) ఏనుగు (బి) సింహము

(సి) పులి (డి) గుర్రము

34. ఆకాశం, వస్త్రం — అను పదములకు నానార్థ మిచ్చు పదం

(ఎ) సంబరం (బి) అంబరం

(సి) కుమ్మరం (డి) కమ్మరం

35. 'యశము' — ఇది ఈ గణమునకు చెందును

(ఎ) భ గణం (బి) జ గణం

(సి) మ గణం (డి) న గణం

36. ఇల్లాలు, గృహిణి, పత్ని, పతి — వీటిలో గుంపుకు చెందని పదం

(ఎ) ఇల్లాలు (బి) గృహిణి

(సి) పత్ని (డి) పతి

37. 'పరోపకారం' — ఇది ఈ సంధియగును

(ఎ) గుణ సంధి (బి) సవర్ణదీర్ఘ సంధి

(సి) ఉకార సంధి (డి) అకార సంధి

www.careerindia.com

CAREERINDIA



38. 'పుణ్యకాలం' — ఇది ఈ సమాసం

(ఎ) బహువ్రీహి సమాసం (బి) ద్వంద్వ సమాసం

(సి) కర్మధారయ సమాసం (డి) తత్పురుష సమాసం

39. 'ఉత్పలమాల' వృత్తములో — ఈ గణములు వచ్చును

(ఎ) మ, స, జ, స, త, త, గ (బి) భ, ర, న, భ, భ, ర, వ

(సి) న, జ, భ, జ, జ, జ, ర (డి) స, భ, ర, న, మ, య, వ

40. కొరకున్, కై — ఇది ఈ విభక్తికి ప్రత్యయాలు

(ఎ) ద్వితియా విభక్తి (బి) తృతీయా విభక్తి

(సి) చతుర్థీ విభక్తి (డి) పంచమీ విభక్తి

41. ఉన్నదాన్ని ఎక్కువ చేసి వర్ణించు అలంకారాన్ని ఇలా అంటారు

(ఎ) ఉపమాలంకారం (బి) అతిశయోక్తి అలంకారం

(సి) స్వభావోక్తి అలంకారం (డి) రూపకాలంకారం

**కింది వాటికి పద సంబంధాలను రాయండి :** 4 × 1 = 4

42. ఐ, ఔ లు : వృద్ధులు :: య, వ, ర లు : ......................... .

43. మహాభారతం : పర్వములు :: రామాయణం : ......................... .

44. విద్య : విద్దె :: గుణం : ......................... .

45. పవిత్రం × అపవిత్రం :: అర్థం × ......................... .

46. **కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** 1 × 3 = 3

వనమున కేగి వందురిన వారని వారల మీరవశ్యముం

47. **కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి :** 1 × 3 = 3

తుంగ భద్రానది గంగానది వలె అందంగా ప్రవహిస్తున్నది.



www.careerindia.com

CAREERINDIA



## భాగం - సి

### (సామెత, లేఖ మరియు వ్యాసం)

48. కింది సామెతలలో *ఒక* దానిని వివరించండి : 1 × 3 = 3

'కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా'

*లేదా*

'భక్తి కలుగు కూడు పట్టెడెనను చాలు'

49. కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి : 1 × 5 = 5

మీ పాఠశాలలో జరుపుకున్న 'ఉపాధ్యాయ దినోత్సవం' గురించి వివరిస్తూ నీ మిత్రునికి లేఖ రాయండి.

*లేదా*

విద్యుత్ కోతను నివారించమని కోరుతూ సంబంధిత అధికారికి లేఖ రాయండి.

50. కింది వానిలో ఏదేని *ఒక* వ్యాసమును రాయండి : 1 × 5 = 5

* వాతావరణ కాలుష్యం - నివారణోపాయాలు
* దూరదర్శిని - లాభ నష్టాలు
* కుటీర పరిశ్రమలు

www.careerindia.com

www.careerindia.com